
దోమకొండలో బేస్‌బాల్ క్రీడలు ప్రారంభం

దోమకొండ, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని దుబ్బ బంగ్లాలో మంగళవారం గడికోట ట్రస్ట్ ఆధ్వర్యంలో బేస్‌బాల్ పోటీలను మండల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు సర్టిఫికెట్స్ అందజేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ బేస్‌బాల్ క్రీడా పోటీల్లో దోమకొండ క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో పాల్గొని దోమకొండకు మంచి పేరును తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి జగన్నాథం, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ సంజయ్‌రావు, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, అండెం శంకర్‌రెడ్డి, కోట మేనేజర్ బాబ్జి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.


బీబీపేటలో సర్వే చేస్తున్న అధికారులు

ఇందిరమ్మ ఇళ్ల.. అర్హులెందరో?

- జిల్లాలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే
- ప్రజాపాలన సమయంలో 2,38,682 దరఖాస్తులు
- ఇప్పటి వరకు 38వేల దరఖాస్తుల సర్వే పూర్తి
- 200ల దరఖాస్తులకు ఒక సర్వేయర్
- పల్లెల్లో వివరాల నమోదుకు ఇబ్బందులు

కామారెడ్డి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఇళ్లు లేని నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చాలనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టడమే కాకుండా ఈ పథకం అమలుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా సర్వే ప్రభుత్వం మొదలు పెట్టింది. జిల్లాలోనూ ఇందిరమ్మ ఇళ్ల అర్హులను గుర్తించేందుకు యంత్రాంగం సర్వే చేపడుతోంది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఎంత మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయో చూడాలి. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్లకు వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ప్రత్యేక బృందాలు పల్లెల్లో పర్యటిస్తూ సర్వే చేస్తు ప్రభుత్వం విడుదల చేసిన ప్రత్యేక యాప్‌లో వివరాలను నమోదు చేస్తున్నారు. ప్రజాపాలనలో జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లకు 2,38,682 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా 38 వేలకు పైగా సర్వే పూర్తయినట్లు సంబంధిత శాఖాధికారులు చెబుతున్నారు. అయితే పల్లెల్లో ఇంటర్నెట్ సిగ్నల్ లేక సర్వర్ రాక యాప్‌లో దరఖాస్తుదారుల వివరాలను నమోదు చేయడంలో కాస్త ఇబ్బందులు తలెత్తుతున్నట్లు సర్వే సిబ్బంది చెబుతున్నారు.

ప్రజాపాలనలో 2.38 లక్షల దరఖాస్తులు

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఆ ప్రభుత్వ హయాంలో విజయవంతంగా అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని నిర్ణయించింది. గత జనవరిలో ప్రజాపాలన గ్రామసభల్లో అర్హుల నుంచి ఇందిరమ్మ ఇళ్లకై దరఖాస్తులను కూడా స్వీకరించింది. జిల్లా వ్యాప్తంగా 2,38,682 ఇందిరమ్మ ఇళ్లకై ప్రజాపాలన దరఖాస్తులు వచ్చాయి. కాగా ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గృహ నిర్మాణశాఖకు ఇందిరమ్మ ఇళ్ల అమలు బాధ్యతను అప్పగించింది. జిల్లాలో నియోజకవర్గానికి 3500ల ఇళ్ల చొప్పున ప్రభుత్వం మొదటి విడత కింద మంజూరు చేయనుంది. ఈ లెక్కన కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాల్లోని మొత్తం 14 వేల ఇళ్ల వరకు వచ్చే అవకాశం ఉంది. స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేయనున్నారు. స్థలం లేని వారికి జాగా ఇవ్వనున్నారు. ప్రజాపాలన దరఖాస్తులు, రేషన్‌కార్డు ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది.

200ల దరఖాస్తులకు ఒక సర్వేయర్

ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే సర్వే పకడ్బందీగా నిర్వహించేందుకు పలుమార్లు సమావేశాలు నిర్వహించి సిబ్బందికి మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రతీ 200ల దరఖాస్తులకు ఒక సర్వేయర్‌ను నియమించారు. ఒక్కో సర్వేయర్ రోజుకు కనీసం 10 నుంచి 15 దరఖాస్తుల సర్వే పూర్తి చేయాలి. మున్సిపాలిటీల్లో సర్వేయర్‌గా వార్డు అధికారి, బిల్ కలెక్టర్, జూనియర్ అసిస్టెంట్, గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ కార్యదర్శి, ఉపాధి సిబ్బందిని నియమించారు. నెల రోజుల్లోగా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. గ్రామాలు, వార్డుల్లో సర్వే సమాచారాన్ని అధికారులు ప్రజలకు ఒక రోజు ముందుగానే తెలుపుతున్నారు. అధికారులు వచ్చినప్పుడు దరఖాస్తుదారులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో పూర్తి వివరాలు అందజేయాలి. ఇళ్ల కేటాయింపులు దివ్యాంగులు, అనాథలు, ఒంటరి మహిళలు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్‌లు, సఫాయి కార్మికులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. దరఖాస్తుదారులు ఉంటున్నది సొంత ఇళ్ల లేక అద్దె ఇళ్ల అనేది మూడు ఫొటోల చొప్పున తీసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. మొదటి విడతలో స్థలం ఉండి ఇళ్లులేని నిరుపేదలకు, గుడిసెలలో నివాసం ఉంటున్న వారికి మంజూరు చేయనున్నారు.

సమగ్రంగా వివరాల సేకరణ

జిల్లాలో ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తుల ఆధారంగా సిబ్బంది సర్వే చేస్తున్నారు. ఇందిరమ్మ యాప్‌లో సుమారు 7 ప్రశ్నలు ఉన్నాయి. భూమి ఉందా, ఏం చేస్తుంటారు, కుటుంబ సభ్యుల సంఖ్య, ఇల్లు, ఇంటి పైకప్పు, లోపల ఇలా మూడు రకాల ఫొటోలు తీసుకుంటున్నారు. పెంకుటిళ్లు, రేకులషెడ్డు, పూరి గుడిసె, డాబా అనే విషయాన్ని పరిశీలిస్తున్నారు. ఇళ్లు నిర్మించుకోవడానికి ఖాళీ స్థలం ఎంత విస్తీర్ణంలో ఉందో స్పష్టంగా చూడడంతో పాటు ఇతర వివరాలు అడిగి నమోదు చేస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా క్షేత్రస్థాయిలో గ్రామ సభలు నిర్వహించి అర్హులను గుర్తిస్తారు.

పల్లెల్లో సమస్య

ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేసేందుకు పల్లెల్లో వెళ్లే సిబ్బందికి కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రధానంగా దరఖాస్తుదారుల వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేసే సమయంలో సర్వర్ డౌన్ అవుతుండడంతో ఆటంకాలు ఎదురవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సిగ్నల్ సమస్య ఉండడమే ఇందుకు కారణం. వీటితో పాటు క్షేత్రస్థాయిలో సర్వే అధికారులకు పలు రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒకే ఇంటి చిరునామాతో మూడు దరఖాస్తులు రావడం తండ్రి, ఇద్దరు కుమారులు గృహలక్ష్మి పెట్టుకున్నారు. ప్రస్తుతం ఉన్న ఇంటిని తండ్రి పేరిట నమోదు చేసి ఖాళీ స్థలం ఉంటే కుమారుల పేర్లను యాప్‌లో నమోదు చేస్తున్నారు. అన్ని పత్రాలు ఉంటే ఒక్కో ఇంటికి కనీసం 20 నిమిషాల వరకు సమయం పడుతుంది. అదేవిధంగా ఇటీవల కులగణన సర్వే చేయడం ఆ వెంటే ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేయడంతో అధికారులు, సిబ్బంది పని ఒత్తిడికి గురవుతున్నారు. పంచాయతీ కార్యదర్శులు సర్వేకు తమకు మినహాయింపు ఇవ్వాలని అధికారులకు విన్నవించిన సంఘటనలు ఉన్నాయి.

రహదారిపై నిర్మించిన బాత్‌రూమ్‌లకు తాళాలు

- చలనం లేని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు
- ఇబ్బందుల్లో వాహనదారులు
- వృథాగా వాటర్ ట్యాంకులు



7

కరడ్‌పల్లి - మోతె రోడ్డుకు మోక్షం కలిగేనా?

- తీవ్ర ఇబ్బంది పడుతున్న రైతులు, ప్రయాణికులు
- విన్నవించినా పట్టించుకోని అధికారులు, నాయకులు
- కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్డును బాగు చేయాలని గ్రామస్థుల వినతి



7


వరి సాగు కోసం నారుమడి పెంచుతున్న రైతన్నలు

వరి సాగుకు సిద్ధమవుతున్న కౌలాస్ ఆయకట్టు రైతన్నలు

పెద్ద కొడప్‌గల్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): గతంలో జుక్కల్ మండలంలో ఎటు చూసినా యాసంగి సీజన్‌లో ఆరుతడి పంటలు దర్శన మిచ్చేవి. అయితే జుక్కల్ మండలం సావర్‌గాం వద్ద కౌలాస్‌నాలాపై ఆనకట్ట నిర్మించడంతో ఆయకట్టు కింద ఉన్న రైతులు ప్రధానంగా వరి పంటను సాగు చేస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణం కాక మునుపు రైతన్నలు శనగ, జొన్న, కంది లాంటి పంటలను సాగు చేసేవారు. కౌలాస్‌నాలా నిర్మాణం పూర్తయిన తర్వాత రైతన్నలు వరి పంటకు ప్రాధాన్యం ఇవ్వడంతో ప్రస్తుతం ప్రాజెక్టు ఆయకట్టు కింద ఉన్న రైతులు వరి పంటను సాగు చేస్తున్నారు. గత సంవత్సరం మండలంలో వరి పంట 2,415 ఎకరాల్లో సాగయితే ఈ సారి 2,488 ఎకరాల్లో వరి పంట సాగు అంచనా వేస్తున్న ట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. ప్రస్తుతం వరి నారుమళ్లు వేసిన రైతులు ఈ నెల చివరి వారంలో వరి నాట్లు వేసేందుకు సిద్ధం అవుతున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పక్కాగా నిర్వహించాలి

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్


దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

భిక్కనూరు, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం భిక్కనూరు మండలం అంతంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో భాగంగా లబ్ధిదారుల పూర్తి వివరాలను సేకరించి యాప్‌లో పొందుపరచాలన్నారు. ప్రస్తుతం నివసిస్తున్న ఇల్లుతో పాటు లబ్ధిదారుల ఫొటో, సొంత ఇల్లు అయితే డాక్యుమెంట్లు, ఇంటి పన్ను చెల్లించిన రసీదులను యాప్‌లో ఎలాంటి తప్పులు లేకుండా అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారిణి రజిత, డివిజినల్ పంచాయతీ అధికారి పీ.వి.శ్రీనివాస్, తహసీల్దార్ శివప్రసాద్, ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి గ్రామస్థులు తెలిపారు.

సైన్స్ సంబురాల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించిన కలెక్టర్

కామారెడ్డి టౌన్: చెకుముఖి సైన్స్ సంబురాల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన లింగంపేట మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు రాహుల్, అబ్దుల్ రెహమన్, ముఖేష్‌లను మంగళవారం కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అభినందించారు. ఆదిలాబాద్ జిల్లాలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన చెకుముఖి సైన్స్ సంబురాల్లో రాష్ట్రస్థాయిలో జిల్లాకు మూడోస్థానం రావడం సంతోషకరమైన విషయమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని తెలిపారు. సమాజ ఉన్నతికి కారణమైన సైన్స్ రంగంలో ప్రతిభ కనబరచడం సంతోషకరమని తెలిపారు. భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమలో జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి దయానంద్, డీఈవో రాజు, ఆర్‌ఎల్‌సీ కిరణ్‌గౌడ్, ప్రిన్సిపాల్ వెంకటరమణ, స్కూల్ కోఆర్డినేటర్ రామ్‌గోపాల్, గైడ్ టీచర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహ సమస్యలను పరిష్కరించాలి

వసతి గృహాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌కు వినతి పత్రం అందించారు. వసతి గృహ సంక్షేమ అధికారులు ఎదుర్కొంటున్న కామన్‌డైట్ మెనూ ఇబ్బందులను, వసతి గృహాల్లో దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమశాఖల అధికారులకు కూడా ఆయా వసతి గృహాల్లో ఉన్న సమస్యలపై వివరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కార్యదర్శి నాగరాజు, కోశాధికారి దేవరాజు, వసతి గృహ అధికారులు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు వివరిస్తున్న టీఎన్‌జీవోస్ నాయకులు



మాట్లాడుతున్న విద్యుత్ వినియోగదారుల నారాయణ

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

నాగిరెడ్డిపేట, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తున్నామని జిల్లా విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ నారాయణ తెలిపారు. మంగళ వారం మండలంలోని బంజారా విద్యుత్ సబ్ స్టేషన్‌లో విద్యుత్ వినియోగదారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లా డుతూ విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి సమస్య తలెత్తినా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని సత్వరమే పరిష్కరించడానికి కృషి చేస్తామ న్నారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలను విద్యుత్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని నిర్ణీత సమయంలో సమస్యల పరిష్కారానికి కృషి జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావన్ కుమార్, డీఈ నాగరాజు, ఏడీ ప్రసాద్‌రెడ్డి, ఏఈ నాగరాజు, జిల్లా విద్యుత్తు వినియోగదారుల ఫోరం సభ్యులు రామకృష్ణ, కిషన్, రాజాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిజాంసాగర్ నీటి విడుదల

- సాగు గేట్ల ద్వారా 1900 క్యూసెక్కుల నీటి విడుదల
- మొదటి విడత ఈనెల 13 నుంచి ఈనెల 27 వరకు


సాగు గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

నిజాంసాగర్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): లక్షా 30వేల ఎకరాలు సాగు చేయడానికి నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన సాగు నీరు మంగళ వారం నాటికి కొనసాగుతునే ఉంది. నిజాంసాగర్ ప్రాజెక్టు సాగు గేట్ల ద్వారా ఈనెల 13వ తేదీన నీటిని విడుదల చేసిన విషయం పాఠకులకు విధితమే. నిజాంసాగర్ ప్రాజెక్టు ద్వారా యాసంగికి లక్షా 30 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు నీటి పారుదల శాఖ అధికార యంత్రాంగం ప్రణాళిక రూపొందించా రు. ప్రాజెక్టు ద్వారా ఆరు విడతలుగా ఏప్రిల్ 3వ తేదీ వరకు ఈ నీటిని అందిస్తుంటారు. విడతల వారీగా విడుదల చేసే నీరు రైతులు వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని ఇరిగేషన్ అధికారులు సూచించారు. 1405 అడుగులకు గాను 1404.55 నీటి సామర్థ్యం కలిగి ఉంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 17.152 టీఎంసీల నీరు నిల్వ ఉందని అధికారులు తెలిపారు. ప్రధాన కాలువ వెంట 1900 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్న నేపథ్యంలో రైతులు పశువుల కాపరులు ఎవరూ కూడా ప్రధాన కాలువలోకి దిగకూడదని అధికారులు హెచ్చరించారు. నీటిని పొదుపుగా వాడుకున్నట్లయితే నిజాంసాగర్ నీటి నిల్వలు వర్షాకాలానికి కూడా నిల్వలు ఉంటాయని, విషయాన్ని రైతులు మర్చిపోకూడదని ప్రాజెక్టు నిర్వహణ అధికారి శివప్రసాద్ తెలిపారు. ఏడాది యాసంగిలో ఆయకట్టు కింద ముందస్తుగానే వరి నార్లు వేసుకుంటున్నారు.

జిల్లాలో రూ.140 కోట్ల విద్యుత్ బకాయిలు


జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్‌కుమార్

నాగిరెడ్డిపేట, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 140కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలు ఉన్నాయని జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం నాగిరెడ్డిపేట మండలంలోని బంజార తండా విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సమావేశంలో పాల్గొన్న అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 140కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలు ఉన్నాయని, ప్రతీ నెల 16 కోట్ల రూపాయల వసూళ్ల లక్ష్యం ఉన్నట్లు, లక్ష్యానికి అనుగుణంగా ప్రతీనెల సుమారు 86 శాతం బకాయిలను వసూలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం 4 లక్షల 35 వేల 147 విద్యుత్ కనెక్షన్లు ఉన్నట్లు తెలిపారు. ఇందులో ఒక లక్షా 12 వేల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో బీపీఎల్ విద్యుత్ కనెక్షన్లు 2,200 ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో 31 మంది ఏఈలు ఉండాల్సి ఉండగా 21 మంది ఏఈలు ఉన్నారని, 10 మంది ఏఈలు లేరని ఆయన తెలిపారు. జిల్లాలో 8 మంది ఏడీలు ఉండాల్సి ఉండగా నలుగురు మాత్రమే ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఉన్న ఏఈ, ఏడీలకు ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించి ఎక్కడ ఎలాంటి విద్యుత్ సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ సిబ్బంది అందరూ స్థానికంగా ఉండాలని, స్థానికంగా ఉండని విద్యుత్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ విద్యుత్‌కు ఎవరైనా పాల్పడితే వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

అధికారులతో సమీక్షా సమావేశం



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్

వేల్పూర్,డిసెంబరు17(ఆంధ్రజ్యోతి): మండలస్థాయి అధికారులతో పచ్చల నడ్కుడ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి సమీక్షాసమావేశం నిర్వహించారు. మండలస్థాయిలో వివిధ ప్రభుత్వశాఖల అధికారులతో ఆయాశాఖల పని తీరుపై సమీక్ష నిర్వహించారు.ప్రజలకు అన్నిసందర్భాల్లో అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేయాలని అన్వేష్‌రెడ్డి అధికారులకు సూచించారు. విధుల నిర్వహణలో అలసత్వం చేయకుండా పనులు చేయాలని అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇళ్లసర్వే తీరును ఎంపీడీవో బాలకిషన్‌ను ఆయన అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ శాఖలో జరుగుతున్న పనితీరుపై డీటీ మధును అడిగితెలుసుకున్నారు. అదే విధంగా వివిధ శాఖల ఏఈలతో, అధికారులతో వారి శాఖల పని తీరుపై సమీక్ష నిర్వహించారు. విధులు నిర్వహించడంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈకార్యక్రమంలో వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, ఎంపీడీవో బాలకిషన్, డీటీ మధు, ఏపీఎం సాయిలు, ఈజీఎస్ ఏపీవో అశోక్, ఐకెపీ ఏపీఎం కిరణ్‌కు మార్, ఇతర శాఖల అధికారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు టక్కరి గంగాధర్, మోహన్, నెహ్రు, లింగేశ్వర్, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో

● ఉపాధ్యాయులకు పలు సూచనలు ● విద్యార్థులకు భోజనం వడ్డన



భోజనం వడ్డిస్తున్న డీఈవో



మాట్లాడుతున్న డీఈవో అశోక్

ఏర్గట్ల, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాను జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా పాఠశాలలోని తరగతి గదులు పరిశీలించి ఉపాధ్యాయుల విద్యాబోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకొని, రికార్డులను పరిశీలించి, ఉపాధ్యాయులకు పలుసూచనలు తెలిపారు.అలాగే విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా వడ్డించి ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు మంచి భోజనం అందిస్తోందని విద్యార్థులు భోజనాన్ని వృధా చేయకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణచారి, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు కృష్ణప్రసాద్, ప్రవీణ్ శర్మ, మునీరుద్దీన్, ట్వింకిల్, సబిత, నరేష్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలుడిపై ఎలుగుబంటి దాడి

● గాయాలతో పరుగు పెట్టి.. ప్రాణాలు కాపాడుకున్న అశ్విత్




గాయపడిన అశ్విత్



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఫారెస్టు ఆఫీసర్లు

ఎడపల్లి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) :ఎడపల్లి మండలం కుర్నాపల్లికి చెందిన అశ్విత్ అనే బాలుడిపై మంగళవారం ఎలుగుబంటి దాడి చేయడంతో.. స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. కుర్నాపల్లికి చెందిన అశ్విత్ గ్రామంలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. మంగళవారం ఉదయం కాలకృత్యాలకని గ్రామ శివారులోని చెరువు గట్టు వద్దకు వెళ్లాడు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న ఓ ఎలుగుబంటి బాలుడిపై దాడి చేసింది. దీంతో అశ్విత్ మోకాలి భాగంలో గాయాలయ్యాయి. బాలుడు భయంతో గట్టిగా అరిచి.. పరుగుల పెట్టడంతో ఎలుగుబంటి దాడి నుంచి తప్పించుకుని ప్రాణాలు కాపాడుకున్నాడు.ఇంటికొచ్చి తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో.. వారు వెంటనే అశ్విత్‌ను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా.. సంఘటన జరిగిన స్థలాన్ని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సంజయ్‌గౌడ్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ప్రతాప్‌లు పరిశీలించారు. ఎలుగుబంటి గ్రామ శివారులో ఉన్న అటవీ ప్రాంతంలోకి వెళ్లిందన్నారు. అటవీ జంతువులు గ్రామంలోకి రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన



దాస్‌నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆర్మూర్‌రూరల్, డిసెంబరు17(ఆంధ్రజ్యోతి):హోలిమేరి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ ఆధ్వర్యంలో మంగళవారం మహిళల ఆరోగ్యస్థితి సానిటరీ ప్యాడ్స్ సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్టిట్యూట్ కార్యదర్శి విజయ శారదరెడ్డి, డైరెక్టర్ కీర్తిరెడ్డిలు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, వ్యాధులు రాకుండా ఎప్పటికప్పుడు వైద్యసిబ్బంది సలహాలు, సూచనలు పాటిస్తే మొదటి దశలోనే వాటిని నివారించవచ్చని వారన్నారు. అనంతరతం మండలంలోని మానిక్‌బండార్, దాస్‌నగర్, ముబారక్‌నగర్ గ్రామాల్లోని విద్యాసంస్థల బాలికలకు సానిటరీ ప్యాడ్స్ సర్వైకల్ క్యాన్సర్‌పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందంతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బోధన్‌రూరల్,డిసెంబరు17(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పట్టణ సీఐ వెంకట నారాయణ అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షీటీమ్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే నేరాలు, టీ సేఫ్ యాప్, డయల్ 100, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, జేజే చట్టం, సైబర్ నేరాల గురించి విద్యార్థులు అవగాహన కలిగిఉండాలన్నారు. చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, షీటీమ్ సిబ్బంది విజయ, సుజాత, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

● కమ్మర్‌పల్లి ఎంపీడీవో రాజా శ్రీనివాస్

కమ్మర్‌పల్లి, డిసెంబరు 17:(ఆంధ్రజ్యోతి) ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు ధీటుగా పనిచేస్తున్నాయి ప్రభుత్వం విద్యార్థుల సౌకర్యార్థం అన్నిరకాల సదుపాలయాలను కల్పిస్తూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యాబోధన చేయిస్తున్నారు. విద్యార్థులు సదుపాయాలు సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత విద్యనభ్యసించాలని కమ్మపల్లి ఎంపీడీవో రాజా శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమార్, పంచాయతీ కార్యదర్శి నర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తుల పంపిణీ

రెంజల్,డిసెంబరు17(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఎంపీడీవో వెంకటేష్, సూపరిండెంట్ శ్రీనివాస్ అంగన్‌వాడీ విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.మంగళవారం అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా అంతటా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాలు



బోధన్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



బాన్సువాడ అంబేద్కర్ చౌరస్తాలో..

బోధన్‌రూరల్,డిసెంబరు17(ఆంధ్రజ్యోతి): లగచర్ల రైతులకు ప్రభుత్వం వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పి రైతులను వెంటనే విడుదల చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద, అచన్‌పల్లి కమాన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ మాట్లాడుతూ లగచర్లలో రైతులను అరెస్టు చేయడం శోచనీయమన్నారు. ఆరోగ్యం బాగా లేని రైతు చేతికి బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకెళ్లడం బాధకరమన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులను విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన కొనసాగుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర మైనారిటీ నాయకులు రజాక్, భవానీపేట్ శ్రీనివాస్, కౌన్సిలర్ బెంజరి గంగారాం, శంకర్ గౌడ్‌తో పాటు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గౌతం ప్రసాద్, సుభాష్, కళ్యాణ్, స్వరూప,శారద, రాము, కిషోర్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: లగచర్ల రైతుల భూములను లాక్కోవ డానికి అన్యాయంగా అరెస్టు చేసిన రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జక్రాన్‌పల్లి బీఆర్‌ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు భోజన్న, మాజీఎంపీపీలు దీకొండ హరిత శ్రీనివాస్, కుంచాల విమల రాజు, మాజీసర్పంచ్‌లు దేవరాజ్, మాజీఎంపీటీసీలు పోతె రాజు, మరియా సతీష్, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు అక్బర్‌ఖాన్, బీఆర్‌ఎస్ నాయకులు అప్పాల అరుణ్‌కుమార్, ప్రేమ్, సతీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవీపేట: లగచర్ల రైతులను అక్రమంగా అరెస్టు చేసి జైలులో నిర్బంధించడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నవీపేట సొసైటీ చైర్మన్ అబ్బన్న, అల్లం రమేష్, గైని సతీష్, స్వామి, సాయిబాబా, గంగన్న, ఒడ్డె రవి, కళ్యాణ్, ఫకీరా, నరహరి తదితరులున్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం బాల్కొండ నియోజకవర్గానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో రైతులపై జరుగుతున్న అరాచకాలు, అణచివేతలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరాచకాల నుంచి లగచర్ల రైతులను కాపాడాలని వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అడుగడుగున రాజ్యాంగాన్ని కాలరాస్తుందని, రాజ్యాంగ వ్యతిరేక చర్యలను అవలంభిస్తుందని ఆరోపించారు.లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిని జైల్లో నిర్బంధించి హింసిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బీఆర్‌ఎస్‌నాయకులు పాల్గొన్నారు.

దోమకొండ: లగచర్ల రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తి వేయాలని మంగళవారం దోమకొండ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముత్యంపేట విండో చైర్మన్ తిరుపతిగౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ కుంచాల శేఖర్ మాట్లాడుతూ రైతులపై అక్రమంగా పెట్టిన కేసులు పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించడం సమంజసం కాదన్నారు. రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత, విధానాలకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశామన్నారు. రైతుల కుటుంబాలను వేధించడం, హింసించడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కిషన్‌రెడ్డి, నాగరాజు, కూర చంద్రం, సునీత, నాగరాజ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజిరెడ్డి, శ్రీనివాస్, పెంటాగౌడ్, మహేశ్, ఎస్‌పాల్, నవీన్, విజయ్, సంజీవరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాజు, బాల్‌నర్సు, తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి: బీఆర్‌ఎస్ పార్టీ ఆదేశ అనుసారం మండల టీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎండగట్టారు. లగచర్ల బాధితులను వెంటనే విడుదల చేయాలని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో సొసైటీ చైర్మన్ నల్లవెల్లి కపిల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ముదాం నర్సింలు, మాజీ మండల అధ్యక్షుడు నల్లవెల్లి రవి, మండల బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

కామారెడ్డిటౌన్:సీఎం సొంత నియోజకవర్గంలోని లగచర్ల గ్రామంలోని రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తు పట్టణ బీఆర్‌ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైలులో నిర్బంధించడం సిగ్గుచేటని అన్నారు. రైతుల చేతుల బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వనిరంకుశ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే తగిన విధంగా బుద్ధిచెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ అధికారప్రతినిధి గైనిశ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్‌యువజనవిభాగం అధ్యక్షుడు భానుప్రసాద్,నాయకులు గెరిగంటి లక్ష్మీనారాయణ, కృష్ణాజీరావు,మల్లేష్‌యాదవ్, సంగీమోహన్,కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మాచారెడ్డి: మాచారెడ్డి మండలంలోని గజ్యానాయక్ తండా ఎక్స్‌రోడ్డులో ఘన్‌పూర్ గ్రామం వద్ద గల అంబేద్కర్ విగ్రహాలకు రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన కేసులను ఎత్తివేయాలని బీఆర్‌ఎస్ నాయకులు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ రైతులకు బేడీలు వేసి చేస్తున్న నిరంకుశపాలన సరైంది కాదని వెంటనేరైతులను విడుదలచేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంజినాయక్, నర్సింలు, రమేష్,మల్లేష్‌యాదవ్, శ్రీనివాస్,సుదర్శన్ గౌడ్,అబ్దుల్‌ఖాన్,హేమ్లానాయక్, శ్రీశైలం,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద: కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లరైతులు దళితులు పేద ప్రజలపై అక్రమంగా కేసులు నమోదుచేయడానికి వ్యతిరేకిస్తు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే అంబేద్కర్‌కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం లగచర్లలో ఫార్మావిలేజ్ అని మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ మాయమాటలు చెబుతూ పేదల భూములు లాక్కునేందుకు కుట్రకుపునుకోవడంపై తీవ్ర స్థాయిలో వ్యతిరేకించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగున రాజ్యాంగాన్ని కాలరాస్తు అమాయక పేద ప్రజలను భయాందోళనకు గురిచేయడం సిగ్గుచేటని ఇష్టం వచ్చినట్లు పరిపాలించేందుకు రాజుల కాలం కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు వెంకట్రావుదేశాయ్,రాంచందర్, నల్చర్‌రాజు, మాజీ వైస్ ఎంపీపీ రాజుపటేల్, మల్లికార్జున్‌పటేల్, బొమ్మల లక్ష్మన్ పాల్గొన్నారు.

బాన్సువాడ: లగచర్ల రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ కాంస్య విగ్రహానికి బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అవమానవీయ, అణిచివేత విధానాలకు నిదర్శనమని బాన్సువాడ బీఆర్‌ఎస్ నాయకులు మోచి గణేష్ మండిపడ్డారు. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని, రైతన్నల కుటుంబాలను వేధించడం, హింసించడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



జక్రాన్‌పల్లిలో..



తాడ్వాయిలో..



మోర్తాడ్‌లో..



మాచారెడ్డిలో..



బిచ్కుందలో..

పంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్టు

నవీపేట,డిసెంబరు17(ఆంధ్రజ్యోతి): తమ డిమాండ్ల సాధనకు ఛలో హైదరాబాద్ చేపట్టిన పంచాయతీ కార్మికులను మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కారోబార్లు, పంచాయతీ కార్మికులను ముందస్తుగా అరెస్టు చేసి వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మిన్ను కుమార్, గంగారాం, రవి, నర్సింలు, రంజిత్, ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులున్నారు.

కోటగిరి: రుద్రూరు మండలంలో గ్రామ పంచాయతీ సిబ్బందిని మంగళవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించే ధర్నాకు వెళ్తున్న సిబ్బందిని ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. శాంతియుతంగా నిర్వహించే ధర్నాను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుని అరెస్టులు చేయించడం బాధకరమని పంచాయతీ సిబ్బంది వాపోయారు.

కమ్మర్‌పల్లి: తమ సమస్యల పరిష్కాం కోరుతు రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు హైదరాబాద్ తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్న కమ్మర్‌పల్లి మండల పంచాయతీ కార్మికులు, కారోబార్లను కమ్మర్‌పల్లి పోలీసులు బుధవారం తెల్లవారుజామున ముందస్తు అరెస్టుచేశారు. మండల కారోబార్‌ల సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్, హసాకొత్తూర్ కారోబార్ వెంకటరమణ, కోనాసమందర్ కారోబార్ మెహన్ అమీర్‌నగర్ కారోబార్ నరేష్‌లకు బుధవారం తెల్లవారుజామున 5గంటలకు స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మధ్యాహ్నం సొంత పూచీ కత్తుపై విడుదలచేసినట్లు తెలిపారు.



మోర్తాడ్‌లో కారోబార్‌లను అరెస్టు చేసిన పోలీసులు

మోర్తాడ్: మండలంలోని పలు గ్రామాలకు చెందిన పంచాయతీ కారోబార్‌లను అరెస్టు చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో పంచాయతీ కారోబార్‌లు, సిబ్బంది ఇందిరా పార్కులో ధర్నా కార్యక్రమం ఉండడంతో ముందస్తు వీరిని అరెస్టు చేశారు.అరెస్టు అయిన వారిలో తిమ్మాపూర్‌కు చెందిన సుదర్శన్, శెట్‌పల్లి పృథ్వీరాజ్, మోర్తాడ్‌కు చెందిన లక్ష్మణ్, ధర్మో రాకు చెందిన సాయన్న, పాలెంకు చెందిన శ్రీనివాస్‌గౌడ్, సుంకెట్‌కు చెందిన రాజేందర్‌లతో పాటు కారోబార్‌ల సంఘం జిల్లా నాయకురాలు సత్తెక్కను అరెస్టుచేశారు.ఉదయం 6గంటలకు తీసుకున్న అదుపులోకి తీసుకున్న పోలీసులు సాయంత్రం వదిలేశారు.

ఇందిరమ్మ సర్వే పరిశీలన



ఆర్మూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు17(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని 12, 30, 31వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను మంగళవారం మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే అధికారులకు సరైన వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట సూపర్‌వైజర్‌లు శేఖర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, వార్డు ఆఫీసర్‌లు, సర్వేయర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు దుప్పట్ల పంపిణీ

కమ్మర్‌పల్లి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో ప్రభుత్వం సరఫరాచేసిన దుప్పట్లను మండల విద్యాధికారి నేర ఆంధ్రయ్య బుధవారం విద్యార్థినిలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, అకౌంటెంట్ మంజుల పాల్గొన్నారు.

చలిమంట అంటుకుని వృద్ధురాలికి తీవ్ర గాయాలు

● చికిత్స పొందుతూ మృతి

నవీపేట,డిసెంబరు17(ఆంధ్రజ్యోతి): మండలంలోని యంచకు చెందిన రొడ్డు పోసాని(63)అనే వృద్ధురాలికి చలిమంట అంటుకుని తీవ్రంగా గాయపడగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిందని ఎస్సై వినయ్ తెలిపారు. గ్రామంలో పోసాని ఒంటరిగా తన రేకుల షెడ్డులో నివసిస్తోందని ఈ నెల 13న రాత్రి సుమారు 7గంటల సమయంలో తన ఇంట్లో చలిమంట కాచుకోగా ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకుందని తీవ్రంగా గాయపడిన ఆమెను 108లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని అన్నారు. 60శాతం కాలిన గాయాలతో చికిత్స పొందుతూ ఆమె మంగళవారం మృతి చెందిందని, మృతురాలి సోదరి కుమారుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ల దొంగ అరెస్టు.. రిమాండ్

బోధన్‌రూరల్,డిసెంబరు17(ఆంధ్రజ్యోతి): పంట పొలాల్లోని రైతులకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ కాయిల్స్‌ను దొంగతనం చేస్తూ నిత్యం రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్‌ల దొంగను మంగళవారం సాయంత్రం బోధన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం బాబా గార్డెన్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు ఒక మోటారు సైకిల్‌పై ఒక బస్తాతో బాబా గార్డెన్ వైపు వస్తుండగా అట్టి వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా సీసీఎస్ సిబ్బంది పట్టుకుని అదుపులోకి తీసుకున్నారన్నారు. వారిని విచారించగా వారు సయ్యద్ మహ్మద్, సయ్యద్ అఫ్సర్ ఇద్దరు స్నేహితులని, వీరితో పాటు అన్సర్ ఖాన్, షేక్ తాహెర్, మహ్మద్ ఇమ్రాన్, షేక్‌అఫ్సర్, మహ్మద్‌లు కలిసి అయన్ యొక్క ఆటోలో మోటార్ సైకిల్‌పై రాత్రి సమయాల్లో నిజామాబాద్ జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో రాత్రి సమయాల్లో తిరుగుతూ రోడ్డు పక్కన పొలాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లు ధ్వంసం చేసి అందులో ఉన్న రాగి, వైరును తొలగించి అమ్ముకునే వారన్నారు. అట్టి డబ్బులను వారందరు పంచుకుని అవసరాలకు వాడుకునే వారన్నారు. దొంగతనాలు చేస్తూ 17-11-2024రోజున వారి స్నేహితులైన అన్సర్ ఖాన్, షేక్ తాహెర్, మహ్మద్ ఇమ్రాన్, మహ్మద్ అయన్ అందరు కలిసి అయన్ యొక్క ఆటోలో ట్రాన్స్‌ఫార్మర్‌లు దొంగతనం చేయడానికి రాత్రి సమయంలో మాక్లూర్ మండలంలోని చిక్లీ గ్రామ శివారులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను దొంగలించడానికి వెళ్లారని, అక్కడ ట్రాన్స్‌ఫార్మర్ యొక్క కరెంట్ వైర్లను అయన్ అనే వ్యక్తి దొంగలిస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అయన్ అక్కడికక్కడే చనిపోయాడని తెలిపారు. అట్టి కేసులో హుస్సేన్ ఖాన్, తాహెర్ మరికొంత మందిపై కేసు నమోదు అయిన అట్టి కేసులో అన్సర్, తాహెర్‌లు అరెస్టు అయి ప్రస్తుతం జైల్లో ఉన్నారని బోధన్‌లోని శ్రీనివాస్ నగర్‌లో దొంగతనం చేసిన రాగి వైర్లు అమ్మడానికి మంగళవారం తీసుకెళ్తుండగా వారిని పోలీసు సిబ్బంది వెంబడించి పట్టుకుని ట్రాన్స్‌ఫార్మర్ల దొంగల దగ్గర 18కిలోల రాగిని, ఒక మోటార్ సైకిల్, రెండు పానాలు, రెండు మొబైల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు తరలించామన్నారు. ఇట్టి వ్యక్తులు నిజామాబాద్ జిల్లాలోని బోధన్, బోధన్ మండలం, రుద్రూరు, కోటగిరి, వర్ని, ఎడపల్లి, రెంజల్, నవీపేట, నందిపేట్, నిజామాబాద్ రూరల్ పరిధిలో మొత్తం 28కేసులను చేధించిన సీసీఎస్ సిబ్బంది, సీఐ సురేష్, రవీందర్, గిరి, రాజేంద్ర ప్రసాద్, బోధన్ సీఐ, సిబ్బంది శ్రీకాంత్‌లను సీపీ అభినందించారు.



ట్రాన్స్‌ఫార్మర్ దొంగను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఇసుక టిప్పర్ పట్టివేత

కోటగిరి,డిసెంబరు17(ఆంధ్రజ్యోతి):పొతంగల్ మండలంలోని కొల్లూరు గ్రామ సమీపంలో మంగళవారం ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్‌ఐ సందీప్ తెలిపారు. పట్టుకున్న టిప్పర్‌ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.సంబంధిత యాజమానిపై తగిన చర్యలు తీసుకుంటామని ఆయనపేర్కొన్నారు. అనుమతి లేకుండా ఇసుకను అక్రమరవాణా చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ హెచ్చరించారు.

నెట్‌బాల్ పోటీల్లో రెంజల్ విద్యార్థి సత్తా

రెంజల్,డిసెంబరు17(ఆంధ్రజ్యోతి): మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న వైష్ణవి ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి నెట్‌బాల్ క్రీడాలలో మూడో స్థానం కైవసం చేసుకుందని ప్రిన్సిపాల్ ఫిరోజ్ హైదర్ తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడాపోటీలలో నిజామాబాద్ జిల్లా తరపున నెట్‌బాల్ టీంకు కెప్టెన్‌గా వ్యవహరించి సత్తాచాటించిందని తెలిపారు. విద్యార్థినికి ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.విద్యార్థినులు చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఈడీ ప్రవీణ్, ఉపాధ్యాయులు పురుషోత్తం, ప్రతాప్, రాజేందర్, గంగాధర్, సురేష్, సలవుద్దీన్, రాధ, స్వప్న, ఇంతియాజ్, జబిరియా, కృష్ణ, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు

సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

ఆర్మూర్‌రూరల్, డిసెంబరు17(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో సీఎం కప్ పోటీల్లో పాల్గొనే సాఫ్ట్‌బాల్, బెస్‌బాల్ జిల్లా జట్లను ఎంపిక చేసినట్లు జిల్లా సాఫ్ట్‌బాల్ సంఘం ప్రధానకార్యదర్శి గంగామోహన్, జిల్లా బెస్‌బాల్ సంఘ ప్రధానకార్యదర్శి వినోద్‌లు తెలిపారు. బెస్‌బాల్ పోటీలకు జిల్లా జట్టు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 18వ తేదీ నుంచి గచ్చిబౌలి స్టేడియంలో జరిగే పోటీల్లో పాల్గొంటారని సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన జిల్లా మహిళల, పురుషుల జట్టు ఈనెల 28వ తేదీ నుంచి మెదక్ జిల్లాలో జరిగే పోటీల్లో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కంటి సుజాత, నవీన్, హెచ్‌ఎం లక్ష్మీనర్సయ్య, కోచ్‌లు నరేష్, సంజీవ్, మౌనిక, అనికేత్, రమేష్‌లు పాల్గొన్నారు.

నర్సరీ పనుల ప్రారంభం

ముప్కాల్, డిసెంబరు17(ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండల కేంద్రంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నర్సరీ పనులను పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతీ సంవత్సరం గ్రామంలో నర్సరీ మొక్కలు పంపకం చేసి వర్షాకాలం ప్రతీ ఇంటికి మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమం మొదలుపెడతామ న్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది రవీంధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్‌గౌడ్, మోహినోద్దిన్, యసుఫ్, సయ్యద్, మజారుద్దిన్, మహమ్మద్ అన్వర్, సయ్యద్, ఫీల్డ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో ప్లాస్టిక్‌పై తనిఖీలు

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు17(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని పలు షాప్‌లలో మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య, కమిషనర్ రాజుల ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు ప్లాస్టిక్‌పై తనిఖీలు నిర్వహించారు. పలు షాప్‌లలో ప్లాస్టిక్ నిర్వహించి జరిమానాలు విధించారు. సింగిల్ ప్లాస్టిక్ వాడకూడదని, లేకుంటే భారీ జరిమానాలు విధిస్తామని తెలిపారు. తక్కువ మోతాదు గల ప్లాస్టిక్‌ను వాడిన పలు షాప్‌లకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టార్ గజానంద్, సిబ్బంది సంతోష్, అంజు, రవి, రాము, తదితరులు పాల్గొన్నారు.

ఉప్లూర్‌లో ఆలయ ప్రథమ వార్షికోత్సవం

కమ్మర్‌పల్లి, డిసెంబరు 17:(ఆంధ్రజ్యోతి)మండలంలోని ఉప్లూర్ గ్రామ శివారుల్లోని రుషికొండపై కొలువుదీరిన అయ్యప్పస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు మూలవిరాట్ అయ్యప్పస్వామికి మహాబలాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా నిర్వమిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా బుధవారం శర్మహిందూధర్మ ఛానల్ ఆస్థాన పండితుడు బ్రహ్మశ్రీ కొడగండ్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో లక్ష్మీవెంకటేశ్వర స్వామి కల్యాణం, అయ్యప్పస్వామికి లక్షపుష్పారన్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి చక్రస్నానం, ఉత్సవమూర్తుల ఊరేగింపు తదితర కార్యక్రమాలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో అయ్యప్ప సేవాసమితి సభ్యులు అయ్యప్ప భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



బ్రాహ్మణపల్లి శివారులో ఎన్‌హెచ్‌ఏఐ రహదారిపై నిర్మించిన బాత్‌రూమ్‌లో బస్టాండ్ ఇదే..

ఎన్‌హెచ్‌ఏఐ రహదారిపై నిర్మించిన
బాత్‌రూమ్‌లకు తాళాలు

● చలనం లేని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు ● ఇబ్బందుల్లో వాహనదారులు



బాత్ రూమ్‌లకు తాళం వేసి ఉన్న దృశ్యం

నిజాంసాగర్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎన్‌హెచ్‌ఏఐ రహదారిపై ప్రజా అవసరాల కోసం నిర్మించిన బాత్‌రూమ్‌లకు తాళాలు వేశారు. దీంతో రహదారి గుండా ప్రయణిస్తున్న ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్‌హెచ్‌ఏఐ రహదారి 161వ రహదారి కాగా, నిజాంసాగర్ మండలం బ్రాహ్మణపల్లి శివారులోని రహదారిపై ఇరువైపులా ఎన్‌హెచ్‌ఏఐ అధికారయంత్రాంగం 2017 సంవత్సరంలో రహదారి నిర్మాణం దశలోనే రోడ్డుకు ఇరువైపులా బాత్‌రూమ్‌లను నిర్మించారు. ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు కొన్నాళ్ల పాటు బాత్‌రూమ్‌లను వినియోగించుకునేందుకు నీటి వసతిని కల్పించి వదిలేశారు. సరైన నిర్వహణ లేక బాత్‌రూమ్‌లకు అధికార యంత్రాంగం తాళాలు వేశారు. దీంతో రహదారి వెంట రాకపోకలు సాగించే ప్రయాణీకులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. సదరు కాంట్రాక్టర్ రహదారి పక్కనే నిర్మించిన బాత్‌రూమ్ బస్టాండ్‌లో తాగునీటి వసతిని కల్పించలేదు. పేరుకు వాటర్ ట్యాంకులను బస్టాండ్‌లో ఉంచినా నీరు మాత్రం లేకపోవడం పట్ల ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు స్పందించి 161వ జాతీయ రహదారిపై నిర్మాణం చేపట్టిన బాత్‌రూమ్‌లకు తాళాలు తీయించి నీటి వసతిని కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



ఎన్‌హెచ్‌ఏఐ 161 రహదారి ఇదే..

● అంగన్‌వాడీలను పర్యవేక్షించే వారేరి ?
● అస్తవ్యస్తంగా మారిన అంగన్‌వాడీల నిర్వహణ
● నీరుగారుతున్న ప్రాథమిక విద్య
● ఉన్నతాధికారులు చర్యలు చేపడితే మేలు



పర్యవేక్షణ లోపం..
చిన్నారులకు శాపం!

ఎడపల్లి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండలంలో అంగన్‌వాడీకేంద్రాల నిర్వహణ గాడి తప్పుతోంది. కేంద్రాలను సక్రమంగా నిర్వహించాల్సిన నిర్వాహకులు నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. చిన్నారులకు పూర్వప్రాథమిక విద్యను సరిగ్గా బోధించడం లేదన్న విమర్శలు సైతం వెల్లువెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు చిన్నారులకు పూర్వప్రాథమిక విద్యను అందించేందుకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటుచేసింది. ఈ కేంద్రాల ద్వారా 3 నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులకు ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించాల్సి ఉంటుంది. చిన్నారుల్లో బోధన సామర్థ్యాలు పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాల్సిన టీచర్లు ఈ దిశగా కృషి చేయడంలేదు. కేవలం భోజనం, గుడ్డు అందించి బోధనను విస్మరిస్తున్నారు. ఫలితంగా మొదటి తరగతి వెళ్లాక తిరిగి పూర్వ ప్రాథమిక విద్యను బోధించాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. చిన్నారుల్లో బోధన సామర్థ్యాలను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం ప్రీస్కూల్ విధానాన్ని సైతం అమలు చేస్తున్నా ఆచరణలో మాత్రం అంగన్‌వాడీ కేంద్రాల్లో మచ్చుకైనా కనిపించడంలేదు.

● ప్రీ స్కూల్‌పై నిర్లక్ష్యం..

అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ నిర్వహణ పట్ల టీచర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న వాదనలు చిన్నారుల తల్లిదండ్రుల నుంచి వ్యక్తమవుతున్నాయి. బేసిక్ విద్యను నేర్పాల్సిన టీచర్లు కేంద్రానికి రాగానే స్మార్ట్ ఫోన్‌లలో నిమగ్నమవుతున్నారు. ఆయాలతో గుడ్డు పెట్టించడం, భోజనం చేయించడం ఆ తర్వాత చిన్నారులను పడుకోబెట్టడం చేస్తున్నారు. సాయంత్రం కాగానే తిరిగి పిల్లలను ఇంటిబాట పట్టిస్తున్నారు. కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో ఇదే దినచర్య కొనసాగుతుందంటే చిన్నారుల ప్రీస్కూల్‌పై టీచర్లు ఎంతటి చిత్తశుద్ధితో పని చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. చిన్నారులకు పౌష్టిక ఆహారంతోపాటు ప్రీస్కూల్ విద్యను అందించేందుకు ప్రతీనెల కోట్లాది రూపాయలను ఖర్చుచేస్తున్నా ఫలితం మాత్రం శూన్యమని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

● పర్యవేక్షణ లోపం..

మండలంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలలో ఏదో ఒక సెంటర్‌ను మండల సూపర్ వైజర్ పర్యవేక్షించాలన్నాది నిబంధన. చివరికి ఈ నిబంధనను సైతం తుంగలో తొక్కుతున్నారు. నిత్యం ఏదో ఒక సెంటర్‌ను మండల సూపర్ వైజర్ పర్యవేక్షిస్తే కేంద్రాల నిర్వహణ సక్రమంగా కొనసాగే వీలుంటుంది. కానీ ప్రతీరోజు కేంద్రాలను సందర్శిస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. సీడీపీఓ సైతం నెలకు ఒకసారైనా మండలంలో పర్యటించి కేంద్రాలను తనిఖీ చేయడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అధికారుల పర్యవేక్షణ లోపం కేంద్రాల్లోని చిన్నారుల పాలిట శాపంగా మారుతుంది. కేంద్రాలను తనిఖీ చేస్తే ప్రీ స్కూల్ విధానం మెరుగుపడే ఆస్కారం ఉంది. ఉన్నతాధికారులు అంగన్‌వాడీ కేంద్రాలలో గాడి తప్పుతున్న ప్రీస్కూల్ విద్యా విధానాన్ని మెరుగు పరిచేలా చర్యలు తీసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

● ఇష్టారాజ్యంగా రికార్డుల నిర్వహణ

అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డులను సక్రమంగా నిర్వహించాల్సిన టీచర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కొన్ని రికార్డులు మాన్యువల్ కాగా, మరికొన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసే రికార్డులు ఉన్నాయి. ప్రతీరోజు పూర్తిస్థాయిలో విద్యార్థులు హాజరు కాకపోయినా వందశాతం వచ్చినట్లు రికార్డుల్లో నమోదు చుయడం గమనార్హం. కేంద్రాలను తనిఖీ చేసేందుకు సూపర్‌వైజర్, మండలస్థాయి అధికారులైన మండల తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారి రాకపోవడంతో కేంద్రాలలో టీచర్లు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా తీరు నెలకొంది. పర్యవేక్షించేందుకు ఎవరు రారన్న గట్టి నమ్మకంతోనే అంగన్‌వాడీ టీచర్లు తప్పుగా రికార్డులలో నమోదు చేస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. దీనికి తోడు అంగన్‌వాడీలకు రాజకీయ రంగు పులుముకుందన్న వాదనలు ప్రస్తుతం మండలంలో చర్చనీయాంశంగా మారాయి. కొందరు రాజకీయ నాయకుల అండదండలతో, పలుకుబడితో కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించకుండా వస్తున్నామా, పోతున్నామా అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. చిన్నారుల బోధన సామర్థ్యం, పౌష్టికాహారంపై తల్లిదండ్రులు ప్రశ్నించే పరిస్థితి లేకుండా కేంద్రాలపై రాజకీయ నీలినీడలు అలుముకున్నాయి. ప్రశ్నించేవారు లేక తనిఖీలు చేసేవారు రాక అంగన్‌వాడీల నిర్వహణ అస్తవ్యస్తంగా మారాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అంగన్‌వాడీ కేంద్రాలను గాడిలో పెడతారో లేదో వేచి చూడాలి.



భక్తి


అంక్సాపూర్‌లో సంతమల్లన్నకు ఐదు రకాల ధాన్యాలతో ఉడికిస్తున్న నైవేద్యాలు

భక్తిశ్రద్ధలతో సంతమల్లన్నకు నైవేద్యాలు

● ఐదు రకాల ధాన్యాలతో వంటకం.. స్వామివారికి నైవేద్యం

వేల్పూర్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంక్సాపూర్ సంతమల్లన్న జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం వేలాది మంది భక్తులు తరలివచ్చి సంతమల్లన్న దేవునికి నైవేద్యాలు సమర్పించారు. అంక్సాపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాలకు కూడా ఆరాధ్యదైవంగా నిలుస్తున్న సంతమల్లన్న ఈ ప్రాంత ప్రజలు గొప్ప పండుగగా భావిస్తారు. జాతర రోజుతోపాటు నైవేద్యాలు సమర్పించుకునే మంగళవారం రాత్రి వరకు గ్రామప్రజలు ప్రత్యేక నియామలతో ఉంటూ సంతమల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్యవసాయ భూమిలో పండిన ఐదురకాల ధాన్యాలను ఒకేచోట వేసి వండిన వంటకాలతో నైవేద్యం వేసి సంతమల్లన్న దేవునికి మొక్కులు తీర్చుకున్నారు. ఇంటి కుటుంబసభ్యులు తలంటు స్నానాలు చేసి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. ఆర్మూర్ డివిజన్ మండలాల గ్రామాల నుంచే కాకుండా కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల నుంచి వాహనాలపై వేలాది మంది భక్తులు ఇక్కడికి చేరుకొని మల్లన్నకు నైవేద్యాలు ఎత్తుకొని గంటల తరబడి నిల్చొని నైవేద్యాలు సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై నాగనాథ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో గ్రామ కమిటీ సభ్యులు, సంత మల్లన్న భక్తులు పాల్గొన్నారు.


అంక్సాపూర్ ఆలయంలో సంతమల్లన్నకు నైవేద్యాలు సమర్పించుకునేందుకు బారులు తీరిన భక్తులు

గ్రామ పంచాయతీ
కార్యదర్శులపై పనిభారం!

● సర్వే పనులతో సతమతం ● గ్రామ పంచాయతీ నిధులు రాక తప్పని అవస్థలు

ఆంధ్రజ్యోతి పరిశీలన




ఆర్మూర్ రూరల్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): గ్రామాలు అభివృద్ధి పథకంలో నడవాలన్నా, పచ్చదనం పరిశుభ్రతతో పాటు ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో గ్రామ పంచాయతీలదే బాధ్యత. వీటిని సక్రమంగా నెరవేర్చాల్సిన పంచాయతీ కార్యదర్శులకు పనిఒత్తిడి ఎక్కువవుతోంది. గ్రామ పంచాయతీలో ఉండే అరకొర నిధులతో నెట్టుకొస్తున్నారు. గ్రామ పంచాయతీలో ప్రజలతో సంబంధాలు ఎక్కువగా ఉంటాయి. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సింది గ్రామ పంచాయతీ సిబ్బందే. దీనికి ప్రభుత్వం సర్వే పనులను పురామయించడంతో పనిభారం ఎక్కువవుతోంది. కుల గణన సర్వే, ఇందిరమ్మ ఇళ్ల సర్వే పనులలో పంచాయతీ కార్యదర్శులకు, కారోబార్‌లకు అప్పగించింది. దీంతో గ్రామాల్లో ఇంటి పనుల వసూలు కార్యక్రమం అటకెక్కింది.

● రోజువారీ కార్యక్రమాలతోనే బీజీబిజీ

పంచాయతీ కార్యదర్శులు రోజువారి పనులతో నిత్యం తీరిక లేకుండా ఉంటున్నారు. గ్రామాల్లో మంచినీటి సరఫరా, వీధిదీపాలు, పైప్‌లైన్ లీకేజీల మరమ్మతులు, డ్రైనేజీల పూడికతీత, తదితర పనులతోపాటు ఇంటి పన్నులు వసూలు చేయాల్సిన బాధ్యత కార్యదర్శులపై ఉంది. వీరికి అదనపు పనులు అప్పగించడంతో ఇంటి పన్నుల వసూళ్లకు అంతరాయం కలుగుతుంది. ఇంటిపన్నులు వసూలు అయితేనే పారిశుధ్య కార్మికులకు, ఇతర సిబ్బందికి వేతనాలు చెల్లించేది. జీపీ సిబ్బందికి వేతనాలు ఇవ్వడానికి ఇబ్బం దులు పడాల్సివస్తోందని పంచాయతీ కార్యదర్శులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.

● గ్రామ పంచాయతీలకు రాని నిధులు

గతంలో గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు వచ్చేవి. వాటితో పలు అభివృద్ధి పనులు చేపట్టేవారు. సర్పంచ్‌ల పదవీకాలం పూర్తయిపోవడంతో గ్రామాల్లో పాలకవర్గం లేదు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కూడా ఇవ్వడం లేదు. గ్రామ పంచాయతీలు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. గత సంవత్సరం కాలంగా ఒక్కసారి మాత్రమే నిధులు వచ్చాయి. గ్రామ పంచాయతీలకు ఎంజీఎన్‌ఆర్, ఈజీఎస్ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు వచ్చేవి. ప్రస్తుతం ఈ నిధులు రాకపోవడంతో జనరల్ ఫండ్‌ను వేతనాలకు, ఇతర వాటికి వినియోగిస్తున్నారు. ప్రతీనెల ఇంటి పన్నులు వసూలు చేసి ఎంతో కొంత సిబ్బందికి జీతాలు ఇవ్వాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. సిబ్బంది జీత భత్యాలతో పాటు వీధిదీపాలు, తాగునీటి సరఫరాకు వినియోగించే విద్యుత్ మోటార్ల బిల్లులను జీపీ చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వం నిధులు విడుదలచేసినా అందులో అధికభారం విద్యుత్ బిల్లుల చెల్లింపునకే పోతోంది. గ్రామపంచాయతీల్లో నిధులు లేకున్నా ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిందే. దీంతో పంచాయతీ కార్యదర్శులకు ఇబ్బందులు తప్పడం లేదు.

● ప్రభుత్వం ఎంపీడబ్ల్యుఎస్‌లకు నేరుగా వేతనాలు వేయాలి

గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టిపర్పస్ వర్కర్స్ (ఎంపీడబ్ల్యుఎస్)లకు ప్రభుత్వం నేరుగా వేతనాలు అందజేస్తే గ్రామ పంచాయతీలకు భారం తగ్గుతోంది. పంచాయతీలలో కారోబార్, ఎలక్ట్రిషన్, ట్రాక్టర్ డ్రైవర్, వాటర్‌మెన్, పారిశుధ్య సిబ్బందికి వేతనాలను ప్రస్తుతం జీపీ జనరల్ ఫండ్ నుంచి చెల్లిస్తున్నారు. ప్రభుత్వం ఇటీవల మల్టిపర్పస్ వర్కర్స్ డాటాను తీసుకుంది. వారి వేతనాలను వారి ఖాతాల్లోనే నేరుగా జమచేస్తే గ్రామ పంచాయతీలపై ఆర్థికభారం తగ్గుతోంది. గ్రామాల్లో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగాలన్న, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీపీలకు నిధులు మంజూరు చేయాలి. అంతేగాకుండా గ్రామపంచాయతీలో పని చేసే పంచా యతీ కార్యదర్శులకు, ఇతర సిబ్బందికి అదనపు బాధ్యతలు కల్పించకుంటే ఉంటే వారు ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు ఆస్కారం ఉంటుంది.

టీయూ రిజిస్ట్రార్‌గా ప్రొ.యాదగిరి కొనసాగింపు

● రిజిస్ట్రార్ పదవి ముగింపుపై ఇప్పటికే 'ఆంధ్రజ్యోతి' వరుస కథనాలు ● ఎట్టకేలకు రిజిస్ట్రార్ కొనసాగింపుతో ఉత్కంఠకు తెర

డిచ్‌పల్లి, డిసెంబరు17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ.యాదగిరిని కొనసాగిస్తూ వైస్‌చాన్స్‌లర్ ప్రొ.యాదగిరిరావు నియామక ఉత్తర్వులు మంగళవారం జారీచేశారు. రిజిస్ట్రార్ యాదగిరి పదవీకాలం ఈనెల 15తో ముగియడంతో వీసీ యాదగిరిరావు రిజిస్ట్రార్ యాదగిరి నే కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రిజిస్ట్రార్ పదవి ముగింపుపై ఈ విషయంలో ఇప్పటికే 'ఆంధ్రజ్యోతి' వరుస కథనాలు ప్రచురించింది. దీంతో ఎట్టకేలకు వీసీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అయితే రిజిస్ట్రార్‌గా యాదగిరి అత్యధిక కాలం కొనసాగడంపై అధ్యాపకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. యాదగిరి మరో 6నెలల్లో పది విరమణ ఉండటంతో రిజిస్ట్రార్‌గా కొనసాగేందుకు వీసీతోపాటు ఉన్నత విద్యామండలి అధికారుల వద్ద తనను కొనసాగించాలని కోరినట్లు తెలిసింది. వర్సిటీలో వివాదాస్పదంగా ఉన్న 2014 బ్యాచ్‌అధ్యాపకుల రిక్రూట్‌మెంట్ పదోన్నతులపై క్లియరెన్స్ ఇచ్చేందుకు హామీఇచ్చినట్లు వర్సిటీలో ప్రచారంజోరుగా సాగుతోంది. అయితే వర్సిటీలో అత్యధిక కాలంరిజిస్ట్రార్‌గా కొనసాగిన యాదగిరిని మరోమారు కొనసాగించడం, ఎంతోమంది సీనియర్ అధ్యాపకులు ఉన్నవారికి అవకాశం కల్పించకుండా యాదగిరినే కొనసాగించడంపై సర్వత్ర చర్చ జరుగుతుంది.

కరడ్‌పల్లి - మోతె రోడ్డుకు
మోక్షం కలిగేనా?

● తీవ్ర ఇబ్బంది పడుతున్న రైతులు, ప్రయాణికులు ● విన్నవించినా పట్టించుకోని అధికారులు, నాయకులు
● కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా రోడ్డును బాగు చేయాలని గ్రామస్థుల వినతి

తాడ్వాయి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కరడ్‌పల్లి - మోతె రోడ్డు అధ్వానంగా తయారైంది. రోజువారి పనుల నిమిత్తం రైతులు, ప్రయాణికులు రోడ్డుపై నడవాలంటే ఇబ్బందికరంగా తయారవుతోంది. 2006-07లో అప్పటి నిజామాబాద్ జిల్లా చైర్మన్ కాటిపల్లి వెంకట్ రమణారెడ్డి ఆధ్వర్యంలో మట్టి రోడ్డు వేయించారు..ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎందరో అధికారులు మారిన రోడ్డు పరిస్థితి మారడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్ష కాలంలో రోడ్డుపై నడవాలంటేనే ఇబ్బందికరంగా ఉందని పలువురు రైతులు చెప్తున్నారు. కరడ్‌పల్లి నుంచి మోతె గ్రామం మీదుగా ఎల్లారెడ్డి ప్రధాన రహదారి కలుస్తోంది. ఈ లింకు రోడ్డు చేయడంతో పలు గ్రామాలకు రాకపోకలు సులువుగా ఉంటాయని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. గత ప్రభుత్వంలో అధికారులకు, నాయకులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేకుండా పోయిందని రైతులు, గ్రామస్తులు అంటున్నారు. ప్రతీ సంవత్సరం గ్రామస్థులు అందరూ కలిసి ఎంతో కొంత డబ్బును పోగేసుకొని వర్షాకాలంలో మొరం వేయించుకుంటున్నామని అంటున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా మోతే రోడ్డుకు మోక్షం లభిస్తుందని గ్రామస్తులు అనుకుంటున్నారు. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు పట్టించుకొని కరడ్‌పల్లి - మోతే వరకు రోడ్డును నిర్మించి ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.



మొరం తేలి ఉన్న కరడ్‌పల్లి - మోతె రోడ్డు

రోడ్డుపై నడవడం ఇబ్బంది
● ఎల్మ సాయిరెడ్డి, రైతు



కరడ్‌పల్లి - మోతె రోడ్డుపై నడవడం చాలా ఇబ్బందికరంగా ఉంది. వర్షాకాలంలో అయితే నడవలేని పరిస్థితుల్లో ఉంటున్నాం. ప్రభుత్వం పట్టించుకుని రోడ్డును మంజూరు చేయించాలి.

డబ్బులు పోగు చేసి మొరం వేసుకుంటున్నాం
● చిట్యాల మైసయ్య, కరడ్‌పల్లి గ్రామస్థుడు



ప్రతీ ఏడాది వర్షాకాలంలో గ్రామస్థులంతా కలిసి తలా కొంత డబ్బును వేసుకుని రోడ్డుపై మొరం వేయించుకుంటున్నాం. ఏ ప్రభుత్వం వచ్చినా పట్టించుకో లేదు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ పట్టించుకోని రోడ్డును వేయించాలి.



బంగారు పతాకాన్ని అందుకుంటున్న విద్యార్థి

సీఎం కప్‌ను గెలుపొందిన మద్నూర్ విద్యార్థులు

మద్నూర్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలుర విద్యాలయం, జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో సీఎం కప్‌ను గెలుపొందారని ప్రిన్సిపాల్ నందాల గంగాకిషోర్ తెలిపారు. పరుగు పందెం 400 మీ. విభాగంలో గోతి జగదీష్ బంగారు పతకం, 200మీ. బి.ఋుతిక్ వెండి పతకం, 100 మీ. సీహెచ్ అరవింద్ కాంస్య పతకం, షటిల్ బ్యాట్మింటన్ జూనియర్ డబుల్స్ విభాగంలో బి.చరణ్, జి.జ్ఞానదీప్ వెండి పతకం, లాంగ్ జంప్ విభాగంలో ఎం.శశికుమార్ వెండి పతకాన్ని సాధించి బహుమతులను అందుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు సహాయ ప్రిన్సిపాల్ సుమన్, ప్రముఖ పద్య కవి బి.వెంకట్, ఉపాధ్యాయులు వేణుగోపాల్, సంతోష్, సమీనా, నరహరి, ప్రసాద్, రాము, గోవింద్, గంగా ప్రసాద్, దత్తాత్రేయలు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

రేపు జుక్కల్‌కు జగద్గురు రాక

మద్నూర్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : అనంత్ శ్రీ విభూషిత్ జగద్గురు రామానందాచార్య శ్రీస్వామి నరేంద్ర ఆచార్య మహరాజ్ గురువారం జుక్కల్ మండలంలోని దోస్‌పల్లి ఉప పీఠానికి వస్తున్నట్లు భక్తులు తెలిపారు. జగద్గురు రాకను పురస్కరించుకుని భక్తులు ఆయా గ్రామాల్లో తిరిగి ప్రచారం నిర్వహిస్తూ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. డిసెంబరు 19, 20వ తేదీల్లో రెండు రోజుల పాటు ఉప పీఠంలోనే స్వామిజీ ఉంటారని భక్తులు సమస్యలకు మార్గదర్శనం చేస్తారని తెలిపారు. ఈ ఉప పీఠానికి మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు రానున్న దృష్ట్యా ఏర్పాట్లు చేస్తున్నారు.

21న జిల్లా స్థాయి సబ్ జూనియర్ ఆర్చరీ పోటీలు

దోమకొండ, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): దోమకొండ గడికోటలో ఈ నెల 21న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ ఆర్చరీ పోటీలు నిర్వహిస్తున్నట్లు కోచ్ ప్రతాప్‌దాస్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ మాట్లాడుతూ ఆసక్తి గల ఉమ్మడి జిల్లాలోని ఆర్చరీ క్రీడాకారులు 21న ఉదయం 8 గంటల లోపు రిపోర్టు చేయాలన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తామన్నారు.

యాదవ సంఘం అధ్యక్షుడిగా మేకల రాములు

నసురుల్లాబాద్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మైలారం యాదవ సంఘం అధ్యక్షుడిగా మేకల రాములు, ఉపాధ్యక్షుడిగా సాయిరాం యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధికి తమ శాయశక్తులా కృషి చేస్తామని పేర్కొన్నారు.



తాడ్వాయిలో పాదయాత్ర నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డి ఎమ్మెల్యేకు మంత్రి పదవి రావాలని

కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

తాడ్వాయి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి ఎమ్మెల్యేకు మంత్రి పదవి రావాలని మండల కాంగ్రెస్ నాయకులు శబరిమాత ఆశ్రమం నుంచి కృష్ణాజివాడి రాజరాజేశ్వర దేవాలయం వరకు కాలినడకన కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి చూసి ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలని మండల నాయకులు అధిష్ఠానాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జూకంటి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు లక్ష్మణ చారి, గైని శివాజీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, అధికార ప్రతినిధి మహమ్మద్ షౌకత్ అలీ, వీడీసీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబీర్ శ్యాం రావు, అధ్యక్షుడు మేకల రాజు, మాజీ ఉప సర్పంచ్ సుధాకర్ రావు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మెట్టు రామచంద్రం, మాజీ సర్పంచ్ బండారి సంజీవ్, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, జలందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

గజ్యానాయక్ తండాలో మృతదేహం



మాచారెడ్డి, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని గజ్యానాయక్ తండా చౌరస్తాలోని సిద్దిపేట్ వెళ్లే రోడ్డు పక్కన గల కోపరేటివ్ బ్యాంక్ ఎదురుగా గుర్తు తెలియని శవం లభించినట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు. మృతుడి ఒంటిపై నీలిరంగు ఎర్రచాయలు గల చొక్కా, ఎరుపురంగులో గల టవాల్, నల్లని ఛాయాలతో తెల్లడబ్బాలు గల నిక్కర్ ధరించి ఉన్నాడన్నారు. మృతుడి వయస్సు 50 సంవత్సరాల వరకు ఉంటుందన్నారు. ఎవరైన గుర్తుపడితే స్థానిక పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్ఐ తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరితగతిన పూర్తి చేయండి

పెద్ద కొడప్‌గల్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరితగతిన పూర్తిచేయాలని మండల ప్రత్యేక అధికారి కిషన్ సిబ్బందికి సూచించారు. మంగళవారం పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను మండల స్థాయి అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను సిబ్బంది తమకు కేటాయించిన యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. దీంతో పాటుగానే సర్వేను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. లబ్ధిదారుల వివరాలు నమోదు చేసే సమయంలో ఏమైనా సందేహాలుంటే సంబంధిత అధికారులతో నివృత్తి చేసుకోవాలని పేర్కొన్నారు. సిబ్బంది యాప్‌లో వివరాలు నమోదు చేసే సమయంలో పొరపాట్లకు తావివ్వకుండా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ్, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దకొడప్‌గల్‌లో సర్వే జరుగుతున్న తీరును పరిశీలిస్తున్న అధికారులు

రెండు గ్రామాల్లో చోరీ

● గంజాయి కేసులో ఆరుగురు రిమాండ్ ● రెండు బైకులు 6సెల్‌ఫోన్‌లు స్వాధీనం

లింగంపేట,డిసెంబరు17(ఆంధ్రజ్యోతి)మండలకేంద్రంలో రెండుని వాస గృహాలతో పాటు పర్మల్లలో ఒక ఇంటిలో దొంగలు తాళం పగులగొట్టి ఇంట్లోని బంగారం,వెండి ఆభరణాలతో పాటు నగదును చోరీ చేసినట్లు స్థానికులు తెలిపారు. ద్విచక్ర వాహనంపై వచ్చిన ముగ్గురు వ్య క్తులు మండల కేంద్రానికి చెందిన రియాజ్ ఇంటికి తాళం వెసి హైదరాబాద్‌కు వెళ్లగా దొంగలు తాళం పగులగొట్టి బీరువాలోని నగదు, బంగారు, వెండి అభరణాలు, పట్టు చీరలను దోచుకుపోయినట్లు తెలిపారు. జావిద్ నివాస గృహంలో బీరువాలో దాచిన బంగారు గొలుసు, కమ్మలు, 14వేల నగదు అపహరించుకు పోయారని వారు తెలియజేశారు. పర్మల్ల గ్రామం లో గ్రామానికి చెందిన గంట బాలమణి ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లగా తెల్లవారు జామున దొంగలుతాళం పగులగొట్టి ఇంట్లోకి చొ రబడి అర తులం బంగారం, వెండి ఉంగరాలు, పట్టగొలుసులు, దోచుకు పోయినట్లు తెలిపారు. చోరీజరిగిన విషయాన్ని తెలుసుకుని సంఘ టన స్థలానికి వెళ్లి పరిశీలించామని ఇంతరకు ఎవరు ఫిర్యాదులు చేయ లేదని ఫిర్యాదు అందితే వెంటనే కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తమని ఎస్సై తెలిపారు.

● రాంపల్లి కొనతండాలో గంజాయి పట్టివేత

లింగంపేట: లింగంపేట మండలంలోని రాంపల్లి కొనతండాలో గంజాయి కొనుగోలు వచ్చిన ఐదుగురు వ్యక్తులతో పాటు విక్రయించే వ్యక్తిని పోలీసులు సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సుధఖర్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. లింగంపేట మండలం రాంపల్లి కొనతండాకు చెందిన దేవాసోత్ శంకర్ గంజాయిని సాగు చేసి విక్రయిస్తున్నాడన్న పక్క సమా చారం మేరకు పోలీసులు ఆదివారం దాడి చేయగా ఒక కేజీ 315 గ్రాముల గంజాయితో పాటు ఒక గంజాయి చెట్టు వారి వద్ద దొరి కిందని ఆయన తెలియజేశారు.గంజాయి కొనుగోలు చేయడానికి వచ్చిన బాయంపల్లికి చెందిన అంచెపు సంతోష్, కోరేపల్‌కు చెందిన పాల్‌ఆస్టిన్, కామారెడ్డికి చెం దిన పిడతల శ్రాకాంత్, బట్టు సాయికృష్ణ, అ డ్లూర్ ఎల్లారెడ్డికి చెందిన మాసర్ల ఇంద్రసేనారెడ్డి లను అదుపులోకి తీసుకుని విచారించగా వారు గంజాయి కొను గోలు చేసి ఉపయోగిం చడంతో పాటు ఇతరులకు విక్ర యిస్తామని ఒప్పున్నట్లు ఆయన తెలియజేశారు.వారిపై కేసులు నమోదు చేసి వారిని సోమవారం రిమాండ్‌కు తరలించి నట్లు ఆయన తెలియజేశారు.



సామగ్రిని పారేసిన దొంగలు

పేదల భూమి పెద్దలు స్వాధీనం చేసుకున్నారు

● ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మాజీ ఎంపీటీసీ

మద్నూర్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో కొందరు ప్రముఖ వ్యాపార వేత్తలు పేదలకు ఇచ్చిన భూమిని వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకుని తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తృత పరుచుకుంటున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై మద్నూర్ మాజీఎంపీటీసీ రాములు జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో తగిన డాక్యుమెంట్లతో ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలోని మైసమ్మ చెరువుకు దగ్గరలో ఉన్న సర్వే నెంబరు 583, 584, 856లో గల భూమి గతంలో ప్రభుత్వ భూమిగా ఉండేదని అందులో కొంత మంది పేదలకు ఇళ్ల స్థలాలకు ఇవ్వడం జరిగిందని, మిగతా భూమిని పెద్దలు స్వాధీనం చేసుకున్నట్లు ఫిర్యాదులు పేర్కొన్నారు.మద్నూర్ గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 583లో 2.01 ఎకరాలు, 584లో 3.11 ఎకరాలు, 846లో 1.32 ఎకరాలు మొత్తం కలిపి 7.04 ఎకరాల ప్రభుత్వ కబ్జా చేసుకున్నారని ఫిర్యాదులో డాక్యుమెంట్లను అందజేశారు. గతంలో సర్వే నెంబర్ 584, 3.11ఎకరాల భూమిలో కొంత భాగం లాల్య తండ్రి ధాన్య అనే వారు వ్యవసాయానికి వాడుకునే వాడని, దీనికి సంబంధించిన పహానీలు జతపరుస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే విధంగా మిగతా భూమికి సంబంధించిన డాక్యుమెంట్లను జత చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తాం



రైతులతో సమావేశమైన అధికారులు

బిచ్కుంద,డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి):సొసైటీ ద్వారా కొనుగోలుచేస్తున్న సోయాబిన్ వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరించడానికి చూస్తామని డీసీవో రామ్మోహన్ అన్నారు. మంగళవారం మం డల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో గోపన్‌పల్లి గ్రామానికి చెందిన రైతుల వద్ద నుండి వారం క్రితం కొనుగోలు చేపట్టిన మూడు లారీలు సోయాబిన్ రిటన్ రావడంతో ఆ గ్రామ రైతులతో జిల్లా అధికారులు సమావేశం అయ్యారు. రైతులు సొసైటీ సిబ్బంది ప్రజాప్రతినిధులు సమక్షంలో చర్చించిన అంశాలను జిల్లాఉన్నతాధికారులకు నివేదించి ఎవరికి కూడా నష్టం కలుగకుండా చూస్తామని డీసీవో రామ్మోహన్ వివరించారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు

పెద్ద కొడప్‌గల్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): గురుకుల పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థినిలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి కిషన్ గురుకుల సిబ్బందికి సూచించారు. మంగళవారం మండల స్థాయి అధికారులతో కలిసి గురుకుల పాఠశాలలో మధ్యాహ్నభోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి కిషన్ మాట్లాడుతు ఇటీవల ప్రభుత్వం విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచినందున పెరిగిన చార్జీల ప్రకారం భోజనం అందించాలని సూచిం చారు. దీంతో పాటుగానే విద్యార్థినిలకు అందించే ఆహారం పోషకాలతో కూ డినట్లు ఉండేలా చూసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ దశరథ్, ఎంపిడివో లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బూత్ అధ్యక్షుడికి ఆర్థిక సహాయం

నసురుల్లాబాద్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): నాచుపల్లి గ్రామానికి చెందిన బీజేపీ బూత్ అధ్యక్షుడు గంపల సాయికుమార్ కొన్ని నెలల క్రితం యాక్సిడెంట్‌లో కాలు విరిగిపోవడం జరి గింది. ఈ విషయం తెలుసుకున్న ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ మంగళవారం భారతీయ జనతా పార్టీ నసురుల్లాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో బాధితుడికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్య క్షుడు సున్నం సాయిలు, వడ్ల సతీష్, మేకల రాములు, శ్రీనివాసరావు, కంది మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సంఘాల ఆర్థిక లావాదేవీలను యాప్‌లో పొందుపర్చాలి



బీర్కూర్‌లో ఐకేపీ సిబ్బందితో మాట్లాడుతున్న డీపీఎం ఐబీ సుధాకర్

బీర్కూర్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): గ్రామసంఘాల ఆర్థిక లావాదేవీల వివరాలను తెలంగాణ సెర్ప్ అకౌంటింగ్ యాప్‌లో పకడ్బందీగా పొందుపర్చాలని డీపీఎం ఐబీ సుధాకర్ ఐకేపీ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆయన బీర్కూర్ మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఐకేపీ సీసీలు, వీవోఏలతో సమావేశం అయ్యారు. గ్రామ సం ఘాల వివరాలను యాప్‌లో ఏ విధంగా నమోదు చేయాలో సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం గంగాధర్, సీసీలు మహేందర్, నాగలక్ష్మి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్‌లో ఉచిత కంటి పరీక్షలు

మద్నూర్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో మంగళవారం మెడివిజన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ దీప్ సింగ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేశామని నిర్వాహకులు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గంగారాం తెలిపారు. ఈ శిబిరంలో 64 మందిని పరీక్షించగా ఐదుగురికి కంటి ఆపరేషన్ కోసం రిఫర్ చేసినట్లు వెల్లడించారు. వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసి మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో వైద్యులు ఖలీల్ అహ్మద్, వర్మ, బాలాజీ, విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు రామారావు, విఠల్ తదితరులు ఉన్నారు.

అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం

బీర్కూర్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): అర్హులైన అభ్యర్థులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని మండల ప్రత్యేక అధికారి అనిల్ అన్నారు. మంగళవారం ఆయన బీర్కూర్ మండలం సంభాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం చేపడుతున్న సర్వే తీరును పరిశీలించారు. మొబైల్ యాప్‌లో సర్వే వివరాలను సరిగ్గా పొందుపరుస్తున్నారా లేదా అనేది పరిశీలించారు. సర్వేను వేగవంతం చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపిడిఓ భాను ప్రకాష్, ఎంపీవో మహబూబ్, జీపీ కార్యదర్శి కృష్ణ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం

నసురుల్లాబాద్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన ఎక్బాల్‌ను మంగళవారం మిర్జాపూర్ ఆదర్శ రైతులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ బీర్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమించినందుకు గాను ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డికి, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్‌చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్దె శ్రీనివాస్, రాధాకృష్ణ, రైతులు తదితరులు ఉన్నారు.

90 రోజుల ప్రణాళికతో విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలి

తాడ్వాయి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): 90 రోజుల ప్రణాళికతో విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ షేక్ సలాం అన్నారు. తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ షేక్‌సలాం సందర్శించి రికార్డులు పరిశీలించారు. అనంతరం కళాశాలలో అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. 90 రోజుల ప్రణాళికతో విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. ప్రతిరోజూ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూనే వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. గతంలో కంటే ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు తీసుకురావాలని ఇందు కోసం అన్ని సబ్జెక్టుల అధ్యాపకులు చిత్తశుద్ధిగా పని చేయాలని పేర్కొన్నారు. ఫిబ్రవరిలో ప్రీఫైనల్, ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయని అప్పటి వరకు కళాశాలలో సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ కళాశాలలను కాపాడుకుంటూ భవిష్యత్ తరాల వారి కోసం కళాశాలలను తీర్చి దిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ యూసుఫ్ హుస్సేన్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న నోడల్ అధికారి సలాం

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

● దోమకొండ ఎస్సై డి. ఆంజనేయులు

ఘటాఘట్



దోమకొండ, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ శాంతి భద్రతలను అదుపులో ఉంచుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేస్తున్నామని దోమకొండ ఎస్సై డి. ఆంజనేయులు 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటార్వ్యూలో తెలిపారు.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఆక్రమ ఇసుకదాందా కొనసాగుతుందా?

ఎస్సై: మండలంలో 9 గ్రామాలున్నాయి. అంబార్‌పేట, కోనాపూర్, సంగమేశ్వర్, సీతారాంపూర్, అంచనూర్, లింగుపల్లి, దోమకొండ, ముత్యంపేట, చింతమాన్‌పల్లి గ్రామాలున్నాయి. మండలంలోని ఏ గ్రామంలో కూడా ఇసుక సోర్స్ లేదు. ఆక్రమంగా మండల పరిధి మీదుగా కూడా ఆక్రమ ఇసుక వెళ్లడం లేదు.

ఆంధ్రజ్యోతి: గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పిస్తున్నారా?

ఎస్సై: గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కల్పించాం. దోమకొండలో గడికోట ట్రస్ట్ మేనేజర్ బాబ్జి సహకారంతో రూ. 7 లక్షలతో 40 సీసీ కెమెరాలను 15 రోజుల్లో ఏర్పాటు చేయించాం. సంగమేశ్వర్‌లో దాతల సహకారంతో అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి ప్రారంభిస్తాం.

ఆంధ్రజ్యోతి: డ్రంకెన్ డ్రైవ్ నివారణకు అవగాహన కల్పిస్తున్నారా?

ఎస్సై: యువకులు మద్యం తాగి వాహనాలు నడుపొద్దని అవగాహన కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: సైబర్ నేరాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్సై: బ్యాంకు అధికారులమంటూ అమాయక ప్రజలను సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారు. కొత్త వ్యక్తుల నుంచి ఫోన్ వస్తే అప్రమత్తంగా ఉండాలి. ఎవరికి ఎలాంటి ఓటీపీ, ఆధార్, ఏటీఎం కార్డుల నెంబర్‌లు చెప్పొద్దు.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఇప్పటి వరకు గంజా కేసులు నమోదు అయ్యాయా?

ఎస్సై: దోమకొండ పరిధిలో ఇప్పటి వరకు ఎలాంటి గంజా కేసులు నమోదు కాలేదు.

ఆంధ్రజ్యోతి: శాంతి భద్రతలు ఎలా ఉన్నాయి?

ఎస్సై: మండలంలోని 9 గ్రామాల్లో అన్ని గ్రామాలకు ఒక్కో కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేసి ప్రతి రోజూ గ్రామాల్లో శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా పెడుతున్నాం. మండలంలో వినాయక చవితి, దుర్గామాత పండుగలు ప్రశాంతంగా జరిగాయి.



మర్కల్‌లో సర్వేను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో చందర్‌నాయక్

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

సదాశివనగర్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల పూర్తి వివరాలను సేకరించాలని జడ్పీ సీఈవో చందర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని మర్కల్ గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో గతంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న ప్రతీ దరఖాస్తుదారుడి ఇంటి వద్దకు వెళ్లి పూర్తి వివరాలు సేకరించాలని తెలిపారు. లబ్ధిదారుడి కుటుంబ పరిస్థితి ప్రస్తుత ఉన్న ఇల్లు పరిస్థితి, వ్యవసాయ భూములు, వాహనాలు, ఆర్థిక పరిస్థితులను కూడా క్షుణంగా పరిశీలించి దరఖాస్తు పూర్తిచేయాలన్నారు. తప్పులు దొర్లకుండా చూడాలని సర్వే నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

జుక్కల్ నియోజక వర్గాన్ని

టూరిజం హబ్‌గా ఏర్పాటు చేయండి

● జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు



పెద్ద కొడప్‌గల్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ నియోజక వర్గాన్ని టూరిజం హబ్‌గా ఏర్పాటు చేయాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. జుక్కల్ నియోజక వర్గంలోని కౌలాస్‌కోట కాకతీయుల కాలంలో 9వ శతాబ్దంలో 350 ఎకరాల్లో నిర్మించారని, ఈ కోట బురుజులతో పాటు, కోటపై 9 గజాల తోపు (ఫిరంగి) ఉందని ఇటువంటి తోపు మరెక్కడా లేదని తెలిపారు. దీంతో పాటుగానే కోటలో సహజ సిద్ధంగా ఏర్పడిన పాలగుండం ఉందని తెలిపారు. ఇక నిజాంసాగర్ ప్రాజెక్ట్ ప్రపంచంలోనే మొదటి సాగు నీటి ప్రాజెక్ట్ అని తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం అయిన తర్వాత నిర్మించిన ప్రాజెక్టులు అంత ప్రాధాన్యత లేవని తెలిపారు. దీంతో పాటుగానే త్రేతాయుగంలో చిన్న కొడప్‌గల్ గ్రామ శివారులో నిర్మించిన రామేశ్వరాలయం ఉందని తెలిపారు. ఇలా ఎంతో ప్రాధాన్యత కలిగిన జుక్కల్ నియోజక వర్గాన్ని టూరిజం హబ్‌గా మారిస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.